పత్రికాప్రకటన                                                    కాకినాడ, ఆగష్టు 27, 2018.

మీ కోసంలో అర్జీదారుల నుండి వచ్చిన అర్జీలు, ఫిర్యాదులు పరిష్కారాన్కి సత్వర చర్యలు చేపట్లాలని జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కాకినాడ కలక్టరేట్ కోర్టు హాలులో నిర్వహించిన మీ కోసంనకు 198 అర్జీలు, ఫిర్యాదులు కలక్టరు కార్తికేయ మిశ్రా, జాయింట్ కలక్టరు మల్లిఖార్జున స్వీకరించి పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు అందజేసారు. ఇళ్లస్థలాలు, ఇళ్లు, ఫించన్లు, భూమి తగదాలు, కుటుంబ సమస్యలు, ఉద్యోగాలు తదితర అర్జీలు రాగా వాటికి ఆయా శాఖలు అధికారులకు కలక్టరు అందజేసి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని మండలలాలకు, ఆయా గ్రామాలకు సంబంధించి అర్జీలపై వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆర్.డి.ఓలు, సబ్ కలక్టర్లు, తహసిల్థార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు పరిష్కరించాలని కలక్టరు జాయింట్ కలక్టరు తగు ఆదేశాలు జారీ చేసారు.

జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా కలక్టరేట్ దిగువ భాగంలో వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు నిర్వహిస్తున్న మీకోసంలో వారి వద్ద నుండి అర్జీలు స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. కొప్పన వినయ్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో సీటు వచ్చిందని సదరు విద్యార్థి అంధుడైనందున సదరమ్ సర్టిఫికేట్ తెచ్చుకుంటేనే గాని చేర్చుకోమని యాజమాన్యం వారు తెలిపారని కలక్టర్‌కు నివేదించగా, మీ-సేవలో దరఖాస్తు చేసుకోవాలని కలక్టర్ తెలిపారు. తుని ఏరియా ఆసుపత్రిలో పిడియాట్రిషియన్ పోస్టు ఖాళీగా ఉందని, మే నెల నుండి దరఖాస్తు చేస్తున్నానని భర్తీ చేయాలని డా॥ సౌమ్య కలక్టర్‌కు అర్జీని సమర్పించగా, వెంటనే భర్తీకి చర్యలు చేపడతామని కలక్టర్ తెలిపారు. ఎస్.గుప్తా ప్రత్యేక ప్రతిభావంతుడు బి.టెక్ చదువుతున్నానని, స్కాలర్‌షిప్పు రాలేదని కలక్టరుకు అర్జీని సమర్పించగా, స్కాలర్‌షిప్పు మంజూరుకు తగు చర్యలు చేపడతామని కలక్టర్ తెలిపారు. కాకినాడ శారదమ్మ గుడి చీడీల పొరకు చెందిన యాళ్ళ నాగేశ్వరరావు ప్రభుత్వం పట్టాలిచ్చిందని అది కొలతలు కొలవడానికి సంబంధిత సిబ్బంది రావడం లేదని కలక్టర్‌కు అర్జీని సమర్పించగా, మున్సిపల్ కమీషనర్‌కు తగు ఆదేశాలు ఇచ్చి కొలతలు కొలిపిస్తామని తెలిపారు. జగ్గంపేట మండలం కాట్రావులపల్లికి చెందిన దళితులు అగ్రవర్ణాల వారు దళితులను కొడుతున్నారని, అమాయకుల మీద అన్యాయంగా కేసులు పెడుతున్నారని, పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని కలక్టర్‌కు తెలుపగా, పరిశీలించి తగు చర్యలు చేపడతామన్నారు. సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థినులు యు.హరితా దేవి , జి.గీత, బ్లెస్సీ రాణి తదితరులు కాలేజిలో మరుగుదొడ్లు లేవని కలక్టర్‌కు అర్జీని అందజేయగా, మరుగుదొడ్లు మంజూరు చేస్తామని, 15 రోజుల్లో పనులు మొదలు పెడతారని కలక్టర్ తెలిపారు.

**కలక్టరేట్ ప్రాగణంలో మీ కోసం :**

జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా కలక్టరేట్ ప్రాంగణంలోని పోర్టికోలో మీకోసం నిర్వహించి వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, అంధులకు అందుబాటులో ఉండి వారి నుండి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలు తెల్సుకుని, సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఇందులో భాగంగా పితాపురం మండలం కొప్పవరానికి చెందిన శీకోలు బూరమ్మ తన చేను జాతీయ రహదారి -216 పనుల భూసేకరణలో భాగంగా ప్రభుత్వం తీసుకున్నారని, నష్టపరిహారం ఇవ్వలేదని కలక్టర్‌కు నివేదించగా, ఆర్డిఓ మీ వద్దకు వచ్చి సమస్యను పరిష్కరిస్తామని కలక్టర్ భరోసా ఇచ్చారు. ఎలావచ్చావని కలక్టర్ బూరమ్మను అడుగగా ఆటోలో వచ్చానని, తిరిగి ఎలావెళతావని అడుగగా ఆటోలో వెళతానని ఆమె జవాబు ఇచ్చారు. దానికి కలక్టర్ స్పందించి చార్జీలకు డబ్బులున్నాయా అని అడుగగా, డబ్బులున్నాయని ఆమె సమాధానమిచ్చారు. ద్రాక్షారామం మండలం వెలంపాలెం గ్రామానికి చెందిన విభిన్నప్రతిభావంతుడు వి.మురళీ రెండు కాళ్ళు పని చేయవని వ్యాపారం చేసుకొనుటకు లోన్ మంజూరు చేయాలని కోరగా, రుణం మంజూరు చేస్తామన్నారు. దేవీపట్నానికి చెందిన తోకల నాగేశ్వరరావు తమ భూమి ప్రోజెక్ట్‌లో పోయిందని, నష్టపరిహారం 111 సెంట్లకు ఇచ్చారని, సర్వే నెం. 103/6లో ఎకరం 80 సెంట్లకు పరిహారం ఇవ్వలేదని కలక్టర్‌కు తెలుపగా, సబ్ కలక్టర్‌కు చెప్పి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఓ, జాయింట్ కలక్టర్-2 విద్యాసాగర్, డిఆర్ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )